28-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు చదువు ద్వారా రాజ్యాన్ని తీసుకోవాలి, ఈ చదువు మిమ్మల్ని డబల్ కిరీటధారులుగా చేసేటువంటిది, మీరు మీ కోసం మీ రాజ్యాన్ని స్థాపన చేసుకుంటారు"

ప్రశ్న:- ఏ కర్తవ్యం ఒక్క తండ్రిది మాత్రమే, దాని కోసం మనుష్యులు పురుషార్థమైతే ఎంతో చేస్తారు కానీ చేయలేకపోతారు?

జవాబు:- అశాంతిమయమైన ప్రపంచాన్ని శాంతిమయంగా చేయడము - ఈ పని కేవలం ఒక్క తండ్రిది మాత్రమే. మనుష్యులు, అందరూ కలిసి ఒక్కటిగా అయిపోవాలని, మొత్తం విశ్వంలో శాంతి ఉండాలని పురుషార్థం చేస్తారు. ఒకరికొకరు శాంతి పురస్కారాలను కూడా ఇచ్చుకుంటారు. కానీ ఎప్పుడైతే ప్రపంచంలో రామరాజ్యం ఉండేదో, అప్పుడు శాంతి ఉండేదని వారికి తెలియదు. ఇప్పుడిది రావణ రాజ్యము, ఇక్కడ శాంతి ఉండనే ఉండజాలదు.

ఓంశాంతి. పారలౌకిక తండ్రి తీసుకువెళ్ళడానికి వచ్చారని పిల్లల మనసులోకి వచ్చింది. ఎక్కడికి తీసుకువెళ్తారు? శాంతిధామానికి. తర్వాత ఏమవుతుంది? ఎవరైతే మంచి రీతిలో చదువుకున్నారో, వారు సుఖధామంలోకి వస్తారు. అక్కడకు వయా ముక్తిధామం రావాల్సి ఉంటుంది. అనంతమైన తండ్రి సుఖాన్నిచ్చేందుకు వచ్చారని ఆత్మ అర్థం చేసుకుంటుంది. రోజంతా ఈ స్మృతి ఉండగలదు. ఎవరికైతే నిశ్చయం లేదో, వారు ఇక్కడకు రాలేరు. మీరు ఈశ్వరీయ సంతానము. నేను పిల్లల ఎదుటకు వచ్చానని బాబా కూడా భావిస్తారు. తప్పకుండా కల్పక్రితం కూడా పతిత భ్రష్టాచారీ ప్రపంచంలోకి వచ్చారు. ఇక్కడ అందరూ భ్రష్టాచారులుగా ఉన్నారు, అక్కడ అందరూ శ్రేష్ఠాచారులుగా ఉంటారు, యథా రాజా రాణి, తథా ప్రజా. ఇది ఈశ్వరీయ సంప్రదాయం మరియు ఆసురీ సంప్రదాయముల ఆట.

పాట:- ఈ ఆటనంతా ఎవరు రచించారు... (కిస్నే యహ్ సబ్ ఖేల్ రచాయా...)

ఏదైనా పాట మోగినప్పుడు, బాబా మనల్ని చాలా ఉన్నతంగా తయారుచేసారని మనసులోకి రావాలి. ఉన్నతోన్నతమైన తండ్రి తప్పకుండా ఉన్నతంగానే చేస్తారు. ఇటువంటి తండ్రికి చాలా మహిమ ఉంది. ఎవరైనా ఏదైనా చేస్తే, వారికి మహిమ జరుగుతుంది, వీరు ఫలానా వ్యాపారంలో చాలా నిష్ణాతులు, ఫలానా వ్యక్తి చాలా తెలివైనవారు అని అంటారు. ప్రతి ఒక్కరిలో గుణాలు ఉంటాయి. పరమపిత పరమాత్ముని మహిమ అందరికన్నా ఉన్నతమైనది. మనుష్యమాత్రులు ప్రతి ఒక్కరికీ తమ తమ పాత్ర లభించి ఉంది. పరమపిత పరమాత్మకు కూడా అత్యంత పెద్ద పాత్ర లభించి ఉంది. ఈ డ్రామాలో పెద్ద-పెద్ద ముఖ్యమైన పాత్రధారులు ఎవరు? కౌరవులు మరియు పాండవులు, ఇరువురినీ సోదరులుగా చూపిస్తారు, మళ్ళీ ఇంకొక వైపు, పెద్ద-పెద్ద భీష్మ పితామహుడు, అశ్వత్థాముడు మొదలైనవారిని చూపిస్తారు, ఇవన్నీ విద్వాంసులు, పండితుల పేర్లు. ఇప్పుడు విద్వాంసులు యుద్ధ మైదానంలో యుద్ధమేమైనా చేస్తారా. నియమం అలా లేదు. అసత్య శరీరము, అసత్య మాయ... రావణుడు అసత్యాన్ని, రాముడు సత్యాన్ని తెలియజేస్తారు. పరమపిత పరమాత్మనే సత్యం అని అంటారు. భగవంతుడు సత్యము. భగవంతుడు ఒక్కరే. ఇకపోతే, రచయిత మరియు రచనల గురించి మనుష్యులు ఏదైతే అర్థం చేయిస్తారో, అదంతా అసత్యము. ఇవన్నీ జ్ఞానం యొక్క విషయాలు. జ్ఞానంలో సత్యమేమిటి, అసత్యమేమిటి అనేది తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. భారత్ యొక్క గీతా జ్ఞానమైతే ప్రాయఃలోపమైపోయింది. అయితే, పిండిలో ఉప్పంత కొన్ని గుర్తులు ఉన్నాయి. తండ్రి అంటారు, నేను వచ్చి పిల్లలకు వేద-శాస్త్రాల సారాన్ని అర్థం చేయిస్తాను. గీత ముఖ్యమైనది, అందులోనే భగవానువాచ ఉంది. తండ్రి అంటారు, మీరు శ్రీకృష్ణ భగవానుడు అన్న పేరు రాసేసారు. కానీ తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు, మీరు ఎవరినైతే భగవంతుడని అంటారో, వారు సత్యయుగం యొక్క మొదటి రాకుమారుడు. వారు మొట్టమొదట నా నుండి వీడ్కోలు తీసుకొని ముక్తిధామము నుండి వచ్చారు - సత్యయుగ రాకుమారునిగా అయ్యేందుకు. అచ్చా - శ్రీకృష్ణునికి ఇంత మహిమ ఉంది, అతనికి తండ్రి కూడా ఉంటారు కదా. తండ్రి ఎలా ఉంటారో, కుమారుడు అలా ఉంటారు. శ్రీకృష్ణుని తండ్రి మహిమ ఏమయింది? శ్రీకృష్ణుడు ఎవరి నుండి వారసత్వాన్ని తీసుకున్నారు? శ్రీకృష్ణుడు సత్యయుగ ఆదిలోని వారు. స్వయంవరం తర్వాత లక్ష్మీ-నారాయణులుగా అయ్యారు. ఎంత ధనవంతులుగా ఉండేవారు. ఇంత ధనం వారి వద్దకు ఎలా వచ్చింది? ఈ సమయంలోనైతే ఏమీ లేదు. అదంతా ఏమైంది? ఇన్ని పదార్థాలు ఎక్కడ నుండి మరియు ఎలా లభించాయి? ఎవరిచ్చారు? అనంతమైన తండ్రి చదివించారని పిల్లలైన మీకు తెలుసు. ఈ చదువుతో మీరు తప్పకుండా

సత్యయుగ రాజులుగా అవ్వనున్నారు. అల్పకాలము కోసం ఎవరైతే వికారీ రాజులుగా అవుతారో, వారేమీ జ్ఞానం ద్వారా అవ్వరు. ఎవరైతే చాలా దాన-పుణ్యాలు చేస్తారో, వారు వెళ్ళి షావుకారు ఇంటిలో జన్మ తీసుకుంటారు. ఇక్కడ మీరు చదువుతో రాజా-మహారాజులుగా అవుతారు, అది కూడా డబల్ కిరీటధారులుగా అవుతారు. కావున, అంతా చేసి తమకు తాము దాగిపోయారని అంటారు. పిల్లలైన మీరు ఎవరైతే ఉన్నారో, మీకు తెలుసు, బాబా రాజ్యాన్ని ఇచ్చారని, మీరు చాలా సుఖంగా ఉండేవారు అని. దేవతల పూజ ఎంత బాగా జరుగుతుంది, పూజను చూడాలంటే శ్రీనాథ ద్వారానికి వెళ్ళి చూడండి. దేవతల జడ చిత్రాలకే ఇంత సామాగ్రిని అర్పిస్తున్నారంటే, స్వయం యజమానులుగా ఉన్నప్పుడు, వారికి లేని ఆహార పానీయాలంటూ ఏముంటాయి. అది కొత్త ప్రపంచం కదా. కొత్త పొలం మంచి పంటనిస్తుంది. పాతదైపోతే శక్తి తగ్గిపోతుంది. పిల్లలైన మీరు సాక్షాత్కారంలో చూసారు. బాబా అర్థం చేయిస్తారు, మీరు అలా ఉండేవారు కదా, మరి ఏమయింది! పంచ వికారాల రూపీ మాయ వచ్చి మిమ్మల్ని అతుక్కుంది మరియు మీరు ముళ్ళలా అవుతూ వచ్చారు. తుమ్మ చెట్టు ఉంటుంది కదా, దానికి చాలా ముళ్ళు ఉంటాయి. దానిని ముళ్ళ అడవి అని అంటారు. ఈ సమయంలో ఒక్కొక్క మనిషి ముల్లులా ఉన్నారు. కామ ఖడ్గాన్ని ఉపయోగిస్తూ ఉంటారు. మాయ అతుక్కోవడంతో రావణ రాజ్యమైపోయింది. మీరు గుప్త వేషంలో ఉన్నారు. ఇది ఎవ్వరికీ తెలియదు.

పిల్లలైన మీరు ఇప్పుడు కల్పక్రితం వలె శ్రీమతంపై నడుస్తున్నారు. కేవలం కల్పక్రితం వలె మాత్రమే కాదు, కల్పకల్పము వలె నడుస్తున్నారు. మీరు కూర్చొని తండ్రి నుండి రాజయోగ శిక్షణను నేర్చుకుంటారు. మీరు అహింసాయుతమైనవారు. మీరు గుప్తమైనవారు. మీకు మీ గురించి తెలుసు, ప్రపంచానికైతే తెలియదు - ఈ శక్తులు గుప్త రీతిలో యోగబలంతో విశ్వంపై తమ దైవీ రాజ్యాన్ని స్థాపన చేస్తున్నారు అని. మీలోని ప్రతి ఒక్కరూ మీ రాజ్యాన్ని తీసుకునేందుకు పురుషార్థం చేస్తారు. ఆ సిపాయిలు తమ చక్రవర్తి కోసం యుద్ధం చేస్తారు. కానీ మీరు మీ కోసమే అంతా చేస్తారు. భారత్ నే బంగారు యుగంగా తయారుచేస్తారు. ఎవరెవరైతే తయారుచేస్తారో, వారే వచ్చి మళ్ళీ రాజ్యం చేస్తారు. అనగా మీరు భారత్ కు గుప్తంగా సేవ చేస్తారు. ఎవరైతే చేస్తారో, వారే ఫలాన్ని పొందుతారు. ఎవరైతే శ్రమించి రాజు, రాణి లేక ప్రజలుగా అవుతారో, వారే వస్తారు. భారత్ లోకే వచ్చి రాజ్యం చేస్తారు. ఇది మీ శివశక్తి పాండవ సైన్యము. పాండవ్ అన్న పదము పండా నుండి వచ్చింది. తండ్రి వచ్చి అర్థం చేయించారు - ముఖ్యమైన ఆత్మిక పండాను (మార్గదర్శకుడను) నేను. పాండవులలో పురుషులు కూడా ఉన్నారు, అలాగే స్త్రీలు కూడా ఉన్నారు. ప్రవృత్తి మార్గం కదా. ఇకపోతే, యుద్ధం యొక్క విషయమేమీ లేదు. శాస్త్రాలలోనైతే ఏమేమి కూర్చొని రాసారు, ఎన్ని పేర్లు చూపించారు. తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు - ఇదంతా డ్రామాలో నిశ్చితమై ఉంది. భక్తితో భగవంతుడు లభిస్తారని అంటారు. భక్తి ఫలాన్ని ఇవ్వడం అనగా సద్గతి చేయడము. తర్వాత సత్యయుగంలో భక్తి మొదలైనవి ఉండవు. సన్యాస ధర్మం వచ్చి చాలా కొద్ది సమయమే అయింది. వీరు స్వర్గంలోకి రాలేరు. స్వర్గంలో ఎవరి రాజ్యముండేది, ఏ ధర్మముండేది అనేది ఇప్పుడు మీకు తెలుసు. తండ్రి వచ్చి దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తారు, అప్పుడు ఇతర ధర్మాల వినాశనం జరుగుతుంది. మీరు ఈశ్వరీయ సంప్రదాయానికి చెందినవారు. వారు ఆసురీ సంప్రదాయానికి చెందినవారు. ఇది ఉన్నదే పతిత ప్రపంచము. ఇప్పుడు మీరంతా, మేము ఈశ్వరుని సంతానము అని అంటారు. ఈశ్వరుడు ఎవరు? వారు నిరాకార శివ్, బ్రహ్మ తత్వము కాదు. బ్రహ్మ తత్వాన్నే ఈశ్వరుడని మనుష్యులు భావిస్తారు. ఇప్పుడు బ్రహ్మ తత్వాన్ని పరమపిత పరమాత్మ అని ఏమైనా అంటారా. స్వయాన్ని ఈశ్వరుడని చెప్పుకుంటారు, బ్రహ్మ జ్ఞాని అన్న పేరు పెట్టుకుంటారు. దానికి అర్థమేమీ లేదు. బ్రహ్మ మహాతత్వము ఆత్మలైన మనం నివసించే స్థానము. సాలిగ్రామాలని కూడా అంటారు. రుద్ర యజ్ఞాన్ని రచించినప్పుడు పరమపిత పరమాత్మది పెద్ద శివలింగము మరియు చిన్న-చిన్న సాలిగ్రామాలను తయారుచేస్తారు. కానీ వాస్తవానికి పరమాత్మ పెద్దగా, ఆత్మలు చిన్నగా ఉండరు. అలా కాదు, వారిని పరమపిత పరమాత్మ, సుప్రీమ్ సోల్, పరంధామంలో ఉండే ఆత్మ అని అంటారు. ఆత్మ ఇంద్రియాల ద్వారా స్మృతి చేస్తుంది. ఇప్పుడీ విషయాలన్నీ మీకు తెలుసు - రచయిత మరియు రచనల ఆదిమధ్యాంతాలు ఏమిటి మరియు ముఖ్యమైన పాత్రధారులెవరు? పాత్రను ఎలా అభినయిస్తారు? ఎవరు ఎన్ని జన్మలు తీసుకుంటారు? ఈ లెక్క అంతా ఉంటుంది కదా. కానీ వీటిలోకి వెళ్ళాల్సిన అవసరం లేదు. తండ్రి అంటారు, పిల్లలూ, ఇది మీ ధర్మపరమైన జన్మ. 84 జన్మలనేది సరియైనది. ఇది ధర్మపరమైన కళ్యాణకారీ జన్మ. ఇప్పుడు మన కళ్యాణం జరగనున్నది. అందుకే, దీనిని కళ్యాణకారీ జన్మ అని, కళ్యాణకారీ యుగమని అంటారు. ఈ సంగమం గురించి ఎవరికీ తెలియదు. సంగమాన్ని యుగే-యుగే అని అనేటప్పటికి నాలుగు సంగమాలను చూపించారు. తండ్రి అంటారు, అలా కాదు, ఆ సంగమాలు దిగే కళకు చెందినవి. సత్యయుగం నుండి త్రేతా వచ్చినప్పుడు రెండు కళలు తగ్గుతాయి. తర్వాత ద్వాపరం నుండి ఇంకా తగ్గిపోతాయి. పతితులవుతూ ఉంటారు. ఇది వెరైటీ ధర్మాల వృక్షము, ఎన్ని భాషలున్నాయి. ఎంత అశాంతి ఉంది. స్వర్గంలో అశాంతి ఉండజాలదని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. ఇక్కడ చాలా మందికి శాంతి పురస్కారం

లభిస్తుంది. శాంతి అయితే లేనే లేదు. అందరూ కలిసి ఒక్కటిగా అవ్వాలని పురుషార్థం చేస్తారు. ఐక్యత ఏర్పడాలని పోప్ కూడా అంటారు. అందరూ సోదరులే కానీ పరస్పరం ఒకరంటే ఒకరికి ఎందుకు పడదు? వారికి డ్రామా గురించైతే తెలియదు. ప్రపంచంలో ఒక్క రామ రాజ్యము ఉన్నప్పుడే శాంతి ఉండేది. ఇప్పుడు రావణ రాజ్యముంది. అనేక ధర్మాలున్నాయి. ఇప్పుడు ఈ అశాంతిని మళ్ళీ శాంతిమయంగా తయారుచేయడం, ఇది ఒక్క తండ్రి పనే కదా! ఇది మొత్తం ప్రపంచం యొక్క ప్రశ్న కదా. ప్రపంచం యొక్క తండ్రికి చింత ఉంటుంది కదా. తండ్రి అంటారు, నేనే ప్రపంచాన్ని శాంతిలోకి తీసుకొస్తాను. భారత్ లో శాంతి ఉండేది కదా. అశాంతి ఆత్మలను తిరిగి ఇంటికి తీసుకువెళ్తారు. ప్రపంచ శాంతి కోసం ప్రపంచమంతటికీ గాడ్ ఫాదర్ అయినవారు రావాలి. ఇది వారి పాత్ర. అందుకే, అంతా చేసి... అందరికీ సుఖశాంతులనిచ్చి దాగిపోతారని అంటారు. ఎలా దాగిపోతారంటే, సత్య-త్రేతాయుగాలలో కూడా వారి గురించి ఎవరికీ తెలియదు, ద్వాపర కలియుగాలలో కూడా ఎవరికీ తెలియదు. ఎప్పటివరకైతే వారు స్వయంగా వచ్చి పరిచయాన్ని ఇవ్వరో, అప్పటివరకు తెలియదు. దేవతలకు కూడా తెలియదు. వారికి తమ ఆత్మ గురించి తెలుసు కానీ రచయితను గురించి తెలుసుకోలేరు. తండ్రి అంటారు - ఈ జ్ఞానం ప్రాయః లోపమైపోతుంది. ఇన్ని మందిరాలు, శాస్త్రాలు ఏవైతే తయారయ్యాయో, ఇవన్నీ సమాప్తమవ్వనున్నాయి. భక్తి మార్గం యొక్క వస్తువు ఒక్కటి కూడా ఉండదు. ఇప్పుడు తండ్రి అంటారు - కేవలం ఒక్క తండ్రినైన నన్ను మాత్రమే స్మృతి చేయండి, ఇతరులందరి పట్ల మమకారాన్ని తొలగించండి. సన్యాసులైతే ఇలా చెప్పలేరు. వారిది నివృత్తి మార్గము. పావనం నుండి పతితంగా, మళ్ళీ పతితం నుండి పావనంగా మీరే అవ్వాలి. డ్రామానుసారంగా సన్యాసుల పాత్ర కూడా ఉంది. వీరు లేకుంటే భారత్ ఇంకా దుఃఖితమై ఉండేది. ముఖ్యమైన విషయము పవిత్రతకు సంబంధించినది. పవిత్రతా శక్తితో మీరు పతిత సృష్టిని, తండ్రి శ్రీమతం ద్వారా పావనంగా చేస్తారు. ఆత్మలమైన మనం బాబాతో పాటు వెళ్ళనున్నాము. పవిత్రమవుతూ-అవుతూ మనం చేరుకుంటాము. ఈ యాత్ర చాలా అద్భుతమైనది. ఓ రాత్రి ప్రయాణీకుడా, అలసిపోకు. సత్యయుగాన్ని పగలు అని అంటారు. మొట్టమొదట మీరు స్వీట్ హోమ్ కు వెళ్ళి, ఆ తర్వాత పగలులోకి వస్తారు. మీరు ఆత్మిక యాత్ర చేస్తున్న బ్రాహ్మణులు, ఇవి ఎంతగా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. తండ్రిని ఎంతగా స్మృతి చేస్తారో, పదవి కూడా అంత ఉన్నతమైనది పొందుతారు. ఇందులో చాలా సంపాదన ఉంది. ఈ సంపాదన చేసుకోకపోతే భస్మమైపోతారు. ఎంతోకొంత శ్రమ చేయాలి కదా. లౌకిక తండ్రిని లేస్తూ-కూర్చుంటూ, నడుస్తూ-తిరుగుతూ స్మృతి చేస్తారు కదా! పారలౌకిక తండ్రిని ఎందుకు మర్చిపోతారు, సిగ్గుగా అనిపించదా! లౌకిక తండ్రిని ఎప్పుడైనా మర్చిపోతారా? పారలౌకిక తండ్రి, ఎవరి ద్వారానైతే స్వర్గ వారసత్వం లభిస్తుందో, వారిని మర్చిపోతే వారసత్వాన్ని కూడా మర్చిపోతారు. ఇక ఏం పదవిని పొందుతారు? ఇక బాబా వచ్చేసారు అని యుక్తిగా తెలియజేస్తూ ఉంటారు. ఇప్పుడు మనకు ఈ శరీరం కూడా అవసరం లేదు. ఇది చాలా మధురమైన జ్ఞానము. ఇచ్చేవారు కూడా చాలా మధురమైనవారు. బాబా, మమ్మల్ని అన్ని దుఃఖాల నుండి విడిపించండి అని అర్ధకల్పముగా దుఃఖంతో స్మృతి చేస్తూ వచ్చారు. ఒకవేళ నా మతంపై నడిచినట్లయితే, ఇప్పుడు మిమ్మల్ని అన్ని దుఃఖాల నుండి విడిపిస్తాను. నేను మీ తండ్రిని కదా. మరి బాబా, మేము మర్చిపోతాము అని ఎందుకంటారు. మీరు పిల్లలు కదా. శాంతిధామానికి, సుఖధామానికి వెళ్తారు కదా. తండ్రినైన నన్ను స్మృతి చేయలేరా. నేను మిమ్మల్ని డబల్ కిరీటధారులుగా చేస్తాను. పిల్లలంటారు, సరే బాబా, స్మృతి చేస్తాము అని, మళ్ళీ అంటారు, మర్చిపోయాము అని. ఆశ్చర్యం కదా - ఇంత స్వర్గ వారసత్వం లభిస్తుంది, అయినా మీరు మర్చిపోతారా? అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి శ్రీమతం మరియు పవిత్రతా శక్తితో ఈ పతిత సృష్టిని పావనంగా చేసే సేవ చేయాలి. మీ కోసం మీ రాజ్యాన్ని స్థాపన చేసుకోవాలి.

2. మధురాతి మధురమైన పారలౌకిక తండ్రి, ఎవరి ద్వారానైతే స్వర్గ వారసత్వం లభిస్తుందో, వారిని నిరంతరం స్మృతి చేయాలి. యోగబలంతో మీ రాజ్యాన్ని తీసుకోవాలి.

వరదానము:- ప్రతి మాట ద్వారా జమా ఖాతాను పెంచుకునే ఆత్మిక భావం మరియు శుభ భావనా సంపన్న భవ

మాటల ద్వారా భావం మరియు భావన, రెండూ అనుభవమవుతాయి. ఒకవేళ ప్రతి మాటలో శుభమైన

మరియు శ్రేష్ఠమైన భావన, ఆత్మిక భావం ఉన్నట్లయితే, ఆ మాటల ద్వారా జమా ఖాతా పెరుగుతుంది. ఒకవేళ మాటలలో ఈర్ష్య, పోటీ, అసహ్యం యొక్క భావన ఏ శాతంలోనైనా కలిసి ఉన్నట్లయితే, మాటల ద్వారా పోగొట్టుకునే ఖాతా ఎక్కువ ఉంటుంది. సమర్థ మాటల యొక్క అర్థమేమిటంటే - ఆ మాటలలో ప్రాప్తి యొక్క భావం మరియు సారం ఉండాలి. ఒకవేళ మాటలలో సారం లేకపోతే, ఆ మాటలు వ్యర్థ ఖాతాలోకి వెళ్ళిపోతాయి.

స్లోగన్:- ప్రతి కారణాన్ని నివారణ చేసి సదా సంతుష్టంగా ఉండటమే సంతుష్టమణిగా అవ్వటము.